నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
15 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శనివారం 6 ఆగస్టు 2022

# దళిత బంధు ఒక పథకం మత్రమే కాదు.. ఉద్యమం

- దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ తెచ్చిన గొప్ప కార్యక్రమం
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు
- మంత్రి హరీష్ రావుతో జున్ను పంచుకొని దళిత బంధు సంబరం జరుపుకున్న బుడ్డాయిపల్లి గ్రామస్తులు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; దళిత బంధు ఒక పథకం మాత్రమే కాదని, అదొక ఉద్యమం అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. వాసాలమర్రిలో దళితబంధు ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం బుడ్డాయిపల్లి దళిత బంధు లబ్ధిదారులు శుక్రవారం అరణ్య భవన్ లో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావు ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ వల్ల తాము ఈరోజు మంచి స్థాయికి చేరుకున్నట్లు మంత్రికి వివరించారు. లబ్దిదారులు పొందిన గేదెల ద్వారా వచ్చిన జున్నును మంత్రికి తినిపించి సంబురం పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. దళిత బంధు ప్రకటించి ఏడాది కావడంతో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. లబ్దిదారులు ఈరోజు ఉపాధి పరంగా నిలదొక్కుకోవడం సంతోషకరం అన్నారు. దళిత బందు మీద ఉన్న అనుమానాలు పటాపంచలు అయ్యాయని, అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం అయ్యింది అన్నారు. దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన దళితులందరికీ దళిత బంధు అందించాలనేది సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా ఇక్కడ పథకం అమలు జరుగుతున్నారు. దళితుల ఎదుగుదలకు తోడ్పడాలని, డైట్, శానిటేషన్, వైన్స్ తదితర టెండర్లలో రిజర్వేషన్ కల్పించినట్లు చెప్పారు. దళిత కుటుంబాలకు దళిత బంధు ఏడాది పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే క్రాంతి మాట్లాడుతూ.దళితుల ఎదుగుదలకు గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప కార్యాన్ని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని టి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. దళితబందు అనే బృహత్తర పథకం తీసుకొచ్చి మా బతుకుల్లో మార్పు తెచ్చిండు.అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిండు.ఆ వర్గం బతుకులనే మార్చేసిండు అని చెప్పారు.తమ జీవితాలింతే ఇక మారవేమో అనుకున్నాము కానీ సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన దళితబంధుతో మా నసీబ్ మారిపోయిందంటున్నారు. ప్రభుత్వం చేసిన ఈ సాయానికి దళితవర్గం అంతా రుణపడి ఉంటుందన్నారు. ఈ పథకం అమలులో ప్రత్యేక చొరవ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు.. ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు బిక్షపతి, వట్ పల్లి జెడ్ పి టి సీ పత్రి అపర్ణ, వరం అధ్యక్షులు వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, నాయకులు సాయి కుమార్, విఠల్ , సదానందం, దళిత బందు లబ్దిదారులు పాల్గొన్నారు.

# కోపరేటివ్ బ్యాంక్ అధికారుల అత్యుత్సాహం

## రైతుల ప్రాణాలతో చెలగాటం




మిగతా 6లో

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడుతారు
- సహకరించని విద్యాకమిటీ లను రద్దుచేయండి

– జిల్లా కలెక్టర్ డా. శరత్



జహీరాబాద్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పరంగా క్షేత్రస్థాయి లో చేపడుతున్నఅభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సంబంధితశాఖ అధికారుల ను జిల్లా కలెక్టర్ డా.శరత్ ఆదేశించారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గం లోని వివిధ శాఖలకు చెందిన అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడు తూ అభివృద్ధి పనులను చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు పడుతారన్నారు. పల్లె ప్రక్రుతి వనాలు, హరిత హారం, మన ఊరు– మనబడి, క్రీడాప్రాంగ ణాల ఏర్పాటు తదితరాలపై సమావేశం నిర్వహించారు. మన ఊరు, మనబడి కార్య క్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవం తం చేయాలన్నారు. పాఠశా లల అభివృద్ధి విషయంలో విద్యాకమిటీ సభ్యులు సహక రించక పోతే అట్టి కమిటీలను రద్దుచేసి విద్యార్థుల తల్లి దండ్రుల సహకారం తీసుకుని నూతన కమిటీలు వేయాలని మడల విద్యాధికారులకు సూచించారు. మనందరం చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజల సహకారం తీసుకోవా లన్నారు. పనులను పూర్తి చేయడంలో అధికారులు నిర్ల క్ష్యం వీడాలన్నారు. గ్రామాల కు మూడు కిలోమీటర్ల దూరం వరకు విరివిగా వివిధ రకాల మొక్కలు నాటాలని చెప్పారు. వర్షాకాలంలోనే మొక్కలు పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ నెల 12వతేదివరకు పనుల న్ని పూర్తి చేయాలన్నారు.

మిగతా 6లో

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

పంచాయతీరాజ్ పనులపై నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమీక్ష



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: పెద్ద శంకరంపేట మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. శుక్రవారం పేటలోని మండల పరిషత్ కార్యాలయంలో పిఆర్ పెండింగ్ పనుల తో పాటు పలు అభివృద్ధి పనులపై సర్పంచులు ఎంపిటిసిలు పిఆర్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.. ఏ గ్రామాలలో పిఆర్ పనులు పెండింగ్లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.. పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని .. నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.. గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ జెడ్పిటిసి విజయరామరాజు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళి పంతులు.. పి ఆర్ ఈ ఈ జోగారెడ్డి.. డి ఈ శ్రీనివాస్.. ఏఈ భాను ప్రకాష్ ఎంపీడీవో రియాజుద్దీన్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : పాలు పెరుగు నిత్యవసర సరుకులపై మెడిసన్ పై జిఎస్టీ ఎత్తివేయాలి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ విద్యుత్ రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలి నిరసన కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ శెట్కర్ పిసిసి సభ్యులు డాక్టర్ పీ.సంజీవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మండల కేంద్రంలో ఏఐసీసీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ సిలిండర్ ఎరువుల వంట నూనె ధరలు తగ్గించాలని నిత్యవసరాలు మెడిసిన్ పై జిఎస్టీ ఎత్తివేయాలని అగ్నిపత్ రద్దు చేయాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఆర్టీసీ ఛార్జీలు తగ్గించాలని రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నేడు నారాయణఖేడ్లో నిరసన కార్యక్రమం నిర్వహించి పెంచిన ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి నిరసన కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ శెట్కర్ పిసిసి సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి పాల్గొని నిరసన తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఎరువుల వంట నూనె నిత్యావసర ధరలు విద్యుత్ చార్జీలు ఆర్టీసీ చార్జీలు రిజిస్ట్రేషన్ చార్జీలు పేదలకు భారంగా మారాయని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించాలని గారు డిమాండ్ చేశారు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతూపోతోందని అన్నారు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి మోడీ ప్రభుత్వం పేద ప్రజల రక్తాన్ని తాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు రోజు రోజుకు ధరలు పెరుగుతుంటే పేద సామాన్య మధ్య తరగతి ప్రజలు ఏ విధంగా బతకాలని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం తానేమీ తక్కువ కాదన్నట్లుగా విద్యుత్ చార్జీలు బస్ చార్జీలు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పెరుగుతున్న ధరలను అదపు చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలందరినీ కలుపుకుని కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పీ.చంద్ర శేకర్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ శెట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శివ రాథోడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆగస్టు 15 నుంచే నూతన మండల పరిపాలన

## డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చెర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి. మేజర్ న్యూస్ : నూతన మండలం ఆగస్టు 15.వ. తేదీన ప్రారంభించబడుతుందని డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చెర్మణ్ బక్కి వెంకటయ్య అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..

అక్బరుపేట భూంపల్లి ఎక్స్ రోడ్ నూతన మండలం ఏర్పాటైన సందర్భంగా సిద్దిపేట ఆర్డీవో అనంతరెడ్డిని మిరుదొడ్డి తహసీల్దార్ తో కలిసి సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జరిచేసినందున తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రభుత్వ విశ్రాంతి భవనంలో పాలన ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడానికి ఈ రోజు భవనాలను పరిశిలించి అధికారులకు ఆగస్టు 15 లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆర్డీవో అనంతరెడ్డితో పాటు డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య. అక్బరుపేట సర్పంచ్ స్వరూప బుచ్చయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు పరిశీలించడం జరిగిందని తెలిపారు.



# టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## – టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమాన్ల రాజిరెడ్డి

రాయపోల్, మేజర్ న్యూస్ : రాయపోల్ మండల కేంద్రంలోని ఇటీవల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొంగర సత్తయ్య తండ్రి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు హనుమాన్ల రాజిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జన్మనిచ్చిన తండ్రిని కోల్పోవడం చాలా బాధాకరం ఇంతకంటే మించిన బాధ జీవితంలో మరొకటి ఉండదని ఆయన అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గల్వ నర్సారెడ్డి, రఫీ, బాలకృష్ణ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేస్తే ఎదురుదాడి తప్పదు

## కాంగ్రెస్ నాయకులు బొమ్మర శ్రీధర్

మిరుదొడ్డి మేజర్ న్యూస్ : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై అనుచిత పదాలతో వాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ నాయకులు భూంపల్లి బోమ్మర శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండి పదవులు అనుభవిస్తూ పక్క పార్టీల నాయకులకు కొమ్ములు కాస్తూ తన కాంట్రాక్టుల కోసమే తన ఆస్తులను కాపాడుకోవడానికే పార్టీ వీడి బిజెపిలొ చెరబొతున్నారని మండిపడ్డారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటారని. రాజగోపాల్ రెడ్డి వెంట ఎవరు వెల్లె పరిస్థితి లేదన్నారు. రాబోయే ఎన్నికలలో మునుగోడు ప్రజలు నిరూపించి తీరుతారని అప్పుడే మునుగోడు ప్రజలు అంటే ఏమిటో తెలిసివస్తూందన్నారు.మరోసారి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వాఖ్యలు చెస్తే ఎదురు దాడి తప్పదని హెచ్చరించారు.

# మహిళా అదృశ్యం



రాయికోడ్ : మండల పరిధిలోని సంగపుర్ గ్రామంలో మహిళా అదృశ్యం కావడం జరిగిందని ఎస్సై ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. సంగపూర్ గ్రామానికి చెందిన ఆశంగారి మోహన్ రెడ్డి తండ్రి గాల్ రెడ్డి కి మరియు ఝరాసంగం మండల జాన్నగామ గ్రామానికి చెందిన చిట్టేపు నరసింహారెడ్డి కూతురు గాయత్రి తో 2021మే 23 న వివహం కావడం జరిగిందని పిర్యాది ఆశం గారి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి కుటుంబ సభ్యులైన గాల్ రెడ్డి తన భార్య మరియు మోహన్ రెడ్డి భార్య గాయత్రి,గాయత్రి వాళ్ళ మేన మామ సంగారెడ్డి అందరూ కలిసి తిని పడుకోవడం జరిగిందని,రాత్రి 2 గంటల ప్రాతంలో పిర్యాది మోహన్ రెడ్డి భార్య మేన మమ సంగారెడ్డి బాత్రూం కోసం అని వెళ్ళడం జరిగింది అదే సమయం లో మోహన్ రెడ్డి బర్యగాయత్రి లేకపోవడం మోహన్ రెడ్డి గమనించాడు. కుటుంబ సభ్యులకు విషయం చెప్పి ఇరుగు పొరుగు వారికి అడగడం జరిగింది కానీ ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం అశం గారి మోహన్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఏడుకొండలు తెలిపారు

# కొనసాగుతున్న దీక్షలు



మేజర్ న్యూస్ జగదేవపూర్: తిగుల్ గ్రామాన్ని మండల కేంద్రంలో ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి ఐదవ రోజు చేరుకున్నాయి. శుక్రవారం దీక్ష లో కుమార్, విక్రమ్, గణేష్ చేపట్టారు. వీరికి మండల సాధన సమితి సభ్యులు, గ్రామ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య పూలమాలలేసి దిక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిగుల్ గ్రామం మండలంలోని చాలా పెద్ద గ్రామం అని మండలం చేసేంతవరకు దిక్షలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తిగుల్ మండల సాధన సమితి సభ్యులు దయానంద రెడ్డి ,బాలకృష్ణ రెడ్డి, ఎల్లారెడ్డి, అశోక్, ఈశ్వర్, కాళిదాసు, కనకయ్య , బాలకృష్ణ, కోటయ్య, నరసింహారెడ్డి, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



సిద్దిపేట/ ప్రతినిధి మేజర్ న్యూస్ : స్వాతంత్ర స్ఫూర్తిని, దేశభక్తిని పెంపొందించేలా జిల్లాలో స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈనెల 8వ తేదీ నుండి 20వ తేదీ వరకు భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో నిర్వహించడంపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం ప్రజలలో స్వాతంత్ర పూర్తిని పెంపొందించి దేశభక్తి పెరిగేలా ఈనెల 8వ తేదీ నుండి 20వ తేదీ వరకు భారత స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, సాధారణ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలనన్నింటిని భాగస్వాములను చేస్తూ షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టాలని అన్నారు. 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాదులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తారని 9వ రోజు జిల్లాలో గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ చేయాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున ప్లాస్టిక్ జెండాలను ఉపయోగించరాదని అన్నారు. 10 వ తేదీన వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించి విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పల్లె ప్రకృతి వనాలు, ఖాళీ స్థలాలలో మొక్కలను నాటాలని ,గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఓ, ఎంపీవోలు, మున్సిపాలిటీ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. 11వ తేదీన పాఠశాల, కళాశాల విద్యార్థులు యువకులచే ఫ్రీడం రన్ నిర్వహించాలని అన్నారు. 12 వ తేదీన జాతీయ సమైక్యతకు చిహ్నంగా నిలిచే రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించి వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమంలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొనాలని అన్నారు. 13వ తేదీ నాడు ఎన్.సి.సి , ఎన్.ఎస్.ఎస్ మరియు విద్యార్థులు, యువకులు, మహిళలచే ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు జాతీయ జెండా, దేశభక్తి స్లోగన్ లతో కూడిన ప్లకార్డులను చేతపట్టి ఫ్రీడం ర్యాలీ నిర్వహించాలని ఈ కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని అన్నారు. 14వ తేదీన జిల్లా కేంద్రం మరియు శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో దేశభక్తుల కూడిన జానపద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, టపాకులతో వెలుగులు నింపాలని తెలిపారు. డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ తో పాటు ఆయా డివిజన్ల ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. 15 వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రం మరియు అన్ని డివిజన్లు, మండలాలు మరియు గ్రామాలులో గల కార్యాలయాల్లో నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది తప్పకుండా పాల్గొనాలని అన్నారు. ఇంటింటా జాతీయ పతాకావిష్కరణ గావించాలన్నారు. 16 న ఉదయం ఏకకాలంలో ఎక్కడివారక్కడ సామూహిక జాతీయ గీతాలాపన చేయాలని అన్నారు. సాయంత్రం జిల్లా కేంద్రంలో కవి సమ్మేళనం నిర్వహించాలని అన్నారు. 17 వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో నిర్వహించాలని అన్నారు. 18 వ తేదీన ఫ్రీడమ్ కప్ పేరుతో అన్ని గ్రామ పంచాయతీలలో జాతీయ సాంప్రదాయక క్రీడా పోటీలను నిర్వహించాలని అన్నారు. 19వ తేదీన అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోరోగులకు పండ్లు, స్వీట్లను,ప్రభుత్వ వృద్ధాశ్రమాలలో వృద్ధులకు , అనాధాశ్రమాలలో అనాథ బాలబాలికలకు పండ్లు, స్వీట్లు, దుస్తులను అందించాలని అన్నారు. 20వ తేదీ నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ మహిళా సంఘాల ఆధ్వర్యంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి రగిలించేలా రంగోలి కాంపిటీషన్ నిర్వహించాలని అన్నారు. 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాలతో పాటు అన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి కార్యాలయాలు, అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారుల కార్యాలయాలు, ఆసుపత్రులు, గ్రామపంచాయతీ బిల్డింగులను విద్యుత్ వెలుగులతో అలంకరించాలని అన్నారు. వరుసగా వర్షాలు కురుస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ లు ముజామిల్ ఖాన్, శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ చెన్నయ్య, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ కాశీనాథ్, సిద్దిపేట ఆర్డిఓ అనంతరెడ్డి, డిపిఓ దేవకీదేవి, డీఈవో శ్రీనివాసరెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏవో రెహమాన్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా 'బింబిసార'

రెండేళ్ల విరామం తర్వాత, అంటే కోవిడ్ తరువాత, 'బింబిసార' (ఃతిఝఛతిబజీటజీ) అనే సోషియో ఫాంటసీ సినిమాతో వచ్చారు నందమూరి కళ్యాణ్ రామ్ (ఔజీనిటజీఝబీటతి ఐజీజూడజీని ఖీజీఝ). అంతకు ముందు ఆయన నటించిన 'ఎంత మంచివాడవురా' ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో ఈసారి ఒక వైవిధ్యమైన కథతో రావాలని అనుకున్నారు. అందుకుగాను తానే నిర్మాణాన్ని తలకెత్తుకొని, భారీ వ్యయంతో ఈ బింబిసార తీశారాయన. సినిమా హాల్‌కి ప్రేక్షకులు రావటం కష్టమవుతున్న ఈ పోస్ట్– కోవిడ్ కాలంలో, ప్రేక్షకుల్ని సినిమా హాల్ వరకూ రప్పించడం పెను సవాలుగా మారిన ఈ రోజుల్లో కళ్యాణ్ రామ్ తన సినిమాని విడుదల చేశారు. ఇది తనకు 'బింబిసార' మీద ఉన్న నమ్మకానికి నిదర్శనం అని సినిమా విడుదలకి ముందే ధీమాగా చెప్పారు. అదీ కాకుండా వశిష్ట అనే కొత్త దర్శకుడి చేతికి ఇంత భారీ బడ్జెట్ సినిమా నిర్మాణ సారథ్యాన్ని అప్పగించడం కూడా సాహసమే అని చెప్పాలి. ఈ సినిమా కథాకాలం సగం మాత్రమే వర్తమానం, మిగతా సగం రాజుల కాలం. కాబట్టి, ఇటువంటి సోషియో ఫాంటసీ బ్యాక్ డ్రాప్‌లో భారీ బడ్జెట్‌తో వచ్చిన 'బింబిసార' మీద అంచనాలు ఉండటం సహజమే. అయితే ఆ అంచనాల్ని ఈ 'బింబిసారుడు' ఎంతవరకూ అందుకోగలిగాడో రివ్యూలో చూద్దాం. (ఃతిఝఛతిబజీటజీ ఖీఛిలత్ఛిలి)

కథ:కథ చెప్పాలంటే ముందుగా ఈ సినిమా ట్యాగ్‌లైన్ గురించి చెప్పుకోవాలి. 'ఏ టైమ్ ట్రావెల్ ఫ్రమ్ ఈవిల్ టు గుడ్' అనేది ఈ సినిమాకి ట్యాగ్‌లైన్. క్రీస్తు పూర్వం 500 సంవత్సరానికి చెందిన త్రిగర్తల సామ్రాజ్యానికి అధినేత బింబిసారుడు (కళ్యాణ్ రామ్) అనే రాజు. అతి క్రూరుడైన బింబిసారుడు.. తన రాజ్యంలోని ప్రజలను తన అధికారం, అహంకారం, బలగర్వంతో ఎంతో బాధిస్తూ ఉంటాడు. అతని కత్తి పడినా, కన్నుపడినా.. ఎదుటి రాజు, రాజ్యం అతనికి దాసోహమవ్వాల్సిందే. ఎదురు తిరిగిన ఎంతటి వాడైనా.. తన కత్తికి బలి కావాల్సిందే. అలాంటి క్రూరుడైన బింబిసారుడుని.. తన కవల సోదరుడు దేవదత్తుడు (కళ్యాణ్ రామ్) ఎదురిస్తాడు. దీంతో బింబిసారుడు తన సోదరుడిని చంపేందుకు ప్రయత్నించగా.. ఈ ప్రయత్నంలో బింబిసారుడిని దేవదత్తుడు ఓ మాయాదర్పణంపై విసిరేస్తాడు. ఆ మాయాదర్పణ మహత్యంతో బింబిసారుడు వర్తమాన కాలంలోకి వచ్చి పడతాడు. వర్తమాన కాలంలోకి వచ్చిన బింబిసారుడుకి ఎదురైన అనుభవాలు ఏంటి? ఆ అనుభవాలతో అతను మంచిగా మారాడా? మాయాదర్పణం ద్వారా విసిరివేయబడ్డ బింబిసారుడు మళ్లీ త్రిగర్తల సామ్రాజ్యానికి వెళ్లవలసిన అవసరం ఎందుకొచ్చింది? ఎలా మళ్లీ అతను ఆ కాలానికి వెళ్లాడు? త్రిగర్తల సామ్రాజ్యం చివరికి ఏమైంది? అనేది తెలియాలంటే నేడు థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాని చూడాల్సిందే. (ఃతిఝఛతిబజీటజీ ఓనీలత్ఛి ఖీఛిలత్ఛిలి)విశ్లేషణ:ఒక సాదాసీదా కథని జనరంజకం చేయడంలోనే దర్శకుడి ప్రతిభ ఉంటుంది. ఈ 'బింబిసార' కథ విషయానికి వస్తే ఇది కూడా ఒక మామూలు సినిమా కథే. క్రూరుడైన రాజు తన రాజ్యంలో ప్రజలను నానా హింసలకూ గురిచేస్తాడు. ఎన్నో ఘోర కృత్యాలు చేస్తాడు. అలాంటి రాజు ? ఆధునిక సంక్షోభ సమాజంలో జీవించాల్సి వస్తుంది. ఇక్కడ మానవత్వం అంటే ఏంటో చూస్తాడు, తాను చేసిన తప్పులను తెలుసుకుంటాడు. ఇది వినటానికి చాలా సింపుల్‌గా ఉంటుంది, కానీ దర్శకుడు వశిష్ట ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని మలిచాడు. కమర్షియల్ హంగులు అన్నీ పెట్టి ఒక సోషియో ఫాంటసీ కథని మొదటి నుండి చివరి వరకు ప్రేక్షకులకు బోర్ కొట్టించకుండా నడిపాడు. అతను 'బింబిసార' పాత్రని మలిచిన విధానం చాలా బాగుంది. అదీ కాకుండా రెండు భిన్నమైన కాలాలను సమన్వయంగా నడిపే తీరు కూడా బాగుంది. దర్శకుడు కొత్తవాడు అయినా ఎక్కడా రాజీ పడకుండా తీశాడు. 'బింబిసార'తో వచ్చే సన్నివేశాలన్నీ చాలా రిచ్‌గా ఆకట్టుకునే విధంగా వున్నాయి. దీనికి తోడు పోరాట సన్నివేశాలు కూడా చాలా బాగా తీసి, ప్రేక్షకుడిలో మరింత ఉత్సుకత పెంచాడు. తన మొదటి సినిమా అయినా వశిష్ట విజయం సాధించాడనే చెప్పాలి.

ఇక నటన విషయానికి వస్తే ఈ సినిమా ఆసాంతం కళ్యాణ్ రామ్ అనే చెప్పాలి. ఇది ఆయన సినిమా కెరీర్‌లో ఒక మైలు రాయి. బింబిసార పాత్రకు ప్రాణం పోసిన కళ్యాణ్ రామ్ నట విశ్వరూపం ఇందులో చూడొచ్చు. బింబిసార, దేవదత్త పాత్రలతో పాటు, నేటి కాలంలో మోడ్రన్ బింబిసార పాత్రలో కూడా ఆయన మమేకమైపోయారు. హావభావ ప్రదర్శనలో కానీ, డైలాగ్స్ చెప్పడంలో కానీ చాలా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైవిధ్యం చూపారు. ఆ కష్టానికి తగిన ఫలితం స్క్రీన్ మీద కనిపిస్తుంది. సినిమాలో కథానాయికలకి ఏమంత ప్రాధాన్యం లేదు. ఈ మధ్యకాలంలో వస్తున్న అన్ని సినిమాలలో మాదిరిగానే హీరోయిన్లు నామమాత్రంగా ఉండటం ఒక మైనస్ పాయింట్ ఈ సినిమాకి. వెన్నెల కిషోర్ పర్వాలేదన్నట్టు చేస్తే, అయ్యప్ప శర్మ కేతుగా బాగా నటించాడు. శ్రీనివాస్ రెడ్డి కొంతమేరకు నవ్విస్తాడు, అలాగే బ్రహ్మాజీ కూడా చిన్న పాత్రలో కనిపిస్తాడు. తనికెళ్ళ భరణి తన పాత్రకు న్యాయం చేశాడు. శా గా హిందీ నటుడు వారిన హుస్సేన్ విలన్‌గా అంత మెప్పించలేకపోయాడు. ఆ స్థానంలో తెలుగు నటుడుని పెడితే బాగుండేదేమో. జబర్దస్త్ నటులు అక్కడక్కడా కనపడుతూ వుంటారు. పాటల చిత్రీకరణ బాగుంది.

ఇవన్నీ కాకుండా, ఈ చిత్రానికి సంగీత దర్శకుడు కీరవాణి ఒక మూల స్తంభంలా నిలిచారనే చెప్పాలి. తను కొన్ని పాటలకు మ్యూజిక్ ఇవ్వటమే కాకుండా, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా గొప్పగా చేశారు. సినిమా ఆసక్తికరంగా ఉండటానికి కీరవాణి ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఒక కారణం. సినిమాటోగ్రఫీ చోటా.కె. నాయుడు పనితనం స్క్రీన్ మీద చక్కగా కనపడుతుంది. ఆయన కూడా ఒక ప్లస్ పాయింట్ అనే చెప్పాలి. అలాగే ఈ సినిమాలో పోరాట దృశ్యాలు కూడా చాలా చక్కగా చిత్రీకరించారు. మొత్తానికి, బింబిసార అనే చిత్రం ఒక పైసా వసూల్ చిత్రం అని చెప్పొచ్చు. అన్నికమర్షియల్ హంగులతో సోషియో ఫాంటసీ బ్యాక్ డ్రాప్‌లో ఒక మాస్ చిత్రాన్ని చక్కగా చూపించారు. సినిమా అయితే మొత్తం కళ్యాణ్ రామ్ అనే చెప్పొచ్చు. ఎందుకంటే అతనే కథని తన భుజస్కందాలపై నడిపించారు. చాలా కాలం తర్వాత ఆయనకి ఒక మంచి బ్రేక్ దొరికినట్టే. అక్కడక్కడా కొన్ని సినిమాటిక్ సీన్స్ వున్నా, రెండో సగం వీక్‌గా అనిపించినా.. 'బింబిసార' సినిమా ఆద్యంతం ఆసక్తికరంగానే ఉంది.

## దురదృష్టవశాత్తు కేసీఆర్ కు ఆరోజు దాసోజు శ్రవణ్ మంచివాడిలా కనిపించారు: బండి సంజయ్

తెలంగాణలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒక్కరోజు వ్యవధిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దాసోజు శ్రవణ్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. కోమటిరెడ్డి ఈ నెల 21న బీజేపీలో చేరనుండగా, దాసోజు శ్రవణ్ కూడా బీజేపీలోకి రావాలంటూ తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ ఆహ్వానం పలికారు.

దాసోజు శ్రవణ్ జాతీయ భావాలున్న వ్యక్తి అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ చురుగ్గా వ్యవహరించారని వెల్లడించారు. దురదృష్టం ఏమిటంటే, ఆనాడు కేసీఆర్ కు శ్రవణ్ చాలా మంచివాడిలా కనిపించారని, కానీ ప్రజల్లో శ్రవణ్ కు ఆదరణ లభిస్తుంటే భరించలేక ఆయనను అణగదొక్కారని బండి సంజయ్ విమర్శించారు. దాసోజు శ్రవణ్ గతంలో ఏబీవీపీ తరఫున పలు ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఆయన తన సొంత గూటికి రావాలని కోరుకుంటున్నామని తెలిపారు.



# సామాన్యుల నడ్డివిరుస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు

**పెంచిన నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలి**
**జిల్లా అధ్యక్షులు కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి**



మెదక్ మేజర్ న్యూస్: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెంచుతూ సామాన్యుల నడ్డివిస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠ తిరుపతి రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనపై, పేద ప్రజల పై నిత్యవసర ధరలు పెంచినందుకు, ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన వరద బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజల రక్తాన్ని తాగుతున్నాయని అన్నారు. వెంటనే పెంచిన నిత్యావసరా ధరలను తగ్గించాలని లేకపోతే ప్రజలే తిరబడే రోజులు వస్తాయని వారు హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, అలాగే పడి పశువులు మరణించిన రైతులకి ఆర్థిక సహాయం చేసి పశువులను పెంచే విధంగా ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు సుప్రభాత రావ్, డీసీసీ అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండారు రాజేశ్వరి, శ్యామ్ సుందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హాఫిజోద్దిన్, మండలాల, పట్టణ అధ్యక్షులు, శ్రీనివాస్, శంకర్, ఆంజనేయులు గౌడ్, యాదగిరి, రాజలింగం, శేఖర్, అక్బర్, రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పేట శిశు మందిర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



పెద్ద శంకరంపేట : వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరుపుకున్నారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారుల మధ్య మహిళలు అమ్మవారిని ప్రత్యేక పూజలు చేస్తూ సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలు చేశారు.. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ ప్రధానాచార్యులు వీరప్ప ఆచార్య బృందం జైహింద్ రెడ్డి.. శ్రీనివాస్.. అధిక సంఖ్యలో మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల టీఆర్ఎస్ నాయకులు శుక్రవారం రోజున హైదరాబాద్ లో ఆర్థిక శాఖ ,ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ను తన నివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు కలిసిన వారిలో రాయికోడ్ మండల టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంజయ్య, మాటూర్ సర్పంచ్ ప్రవీణ్ ,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **రాయికోడ్ మేజర్ న్యూస్:**

# సేవ భావం కలిగిన వ్యక్తి రమేష్ నాయక్

**రమేష్ నాయక్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి**



నర్సాపూర్ మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రమేష్ నాయక్ ను రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉంచేలా కృషి చూస్తానని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రమేష్ నాయక్ జన్మదిన వేడుకలను గిరిజనులు రమేష్ నాయక్ అభిమానులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్



నాయక్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గిజనుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ సంపాదించే గుణం ఎందరికో ఉంటుందని అందులో సాయం చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుందన్నారు సాయం చేసి గుణం ఉన్న వారిలో రమేష్ నాయక్ ఒక్కరన్నారు అనంతరం నియోజకవర్గం నుండి గిరిజనులు రమేష్ నాయక్ అభిమానులు భారీగా తరలివచ్చి రమేష్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అంతకుముందు హైదరాబాద్ వెళ్లి మార్గంలో ఉన్న సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి రమేష్ నాయక్ లు ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి డిజె పాటల బాజా బజ్జంత్రీల మధ్య ఓపెన్ టాప్ జీపుపై భారీ ర్యాలీగా ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనసూయ అశోక్ గౌడ్ ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్ రెడ్డి హత్నూర ఎంపీపీ నర్సింలు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి దుర్గారెడ్డి గిరిజన సంఘం నాయకులు శివాజీ నాయక్ బబ్బులు మహేష్ సురేష్ సుధాకర్ రాజేందర్ రూప్ సింగ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పెంట్యా నాయక్ సామ్యా నాయక్ గణేష్ నాయక్ రామచందర్ నియోజకవర్గంలోని గిరిజనులు పాల్గొన్నారు



# సీనియర్ నాయకులు లింగాల పద్మారావు ను కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనీలోటు

**డీసీసీ అధ్యక్షులు కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి**



మెదక్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల పద్మారావు ను కోల్పోవడం పార్టీకి తీరని లోటని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠ తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని స్థానిక మాయ గార్డెన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లింగల పద్మారావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు కంఠ తిరుపతి రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ ఉపసర్పంచ్ గా రాజకీయ జీవితం మొదలు పెట్టి, సర్పంచ్ గా, ఎంపీపీ గా, జిల్లా ఉపాధ్యక్షులుగా అయన ఏనలేని సేవ చేసారని అన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన నాయకుడు అటువంటి నాయకుడిని రాబోయేతరంలో చూడలేమాన్నారు, ఆయన మరణం ముఖ్యంగా హవేలి ఘనాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటని ఏ కార్యక్రమము ఉన్నా ఉత్సహంగా పాల్గొని ఎప్పటికప్పుడు యువకులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగిన నాయకుడ్ని కొలిపోవడం మంది బాధాకరం అని అన్నారు. భగవంతుడు వారి కుటుంభ సభ్యులకి మనోధైర్యం కలిపించాలని, అలాగే వారి సభ్యులకీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు సుప్రభాత రావ్, డీసీసీ అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండారు రాజేశ్వరి, శ్యామ్ సుందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హాఫిజోద్దిన్, మండలాల, పట్టణ అధ్యక్షులు, శ్రీనివాస్, శంకర్, ఆంజనేయులు గౌడ్, యాదగిరి, రాజలింగం, శేఖర్, అక్బర్, రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ సంతోషి మాత ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**
**అమ్మవారి కి ఒడిబియ్యం సమర్పించిన మహిళలు**

మెదక్ మేజర్ న్యూస్ : శ్రావణ మాసం ను పురస్కరించుకుని మెదక్ పట్టణంలో శ్రీ సంతోషి మాత ఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. శుక్రవారంశ్రావణ మాసం రెండవ శుక్రవారం ను పురస్కరించుకుని పట్టణంలో పలు ఆలయాల్లో, నివాసాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలోని కుమ్మరి గడ్డ సంతోషిమాత దేవాలయంలో ఆలయ అర్చకులు విశ్వకర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి అమ్మవారికి అభిషేకం, అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించి కుంకుమార్చన చేశారు. అమ్మవారి సన్నిధిలోని మహిళలు వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు.



ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం తో ఆలయాలు భక్తుల తో కిక్కిరిసి పోయాయి.

# ప్రభుత్వం పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలి

## ఆర్డీవో కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకుల ధర్నా



నర్సాపూర్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించి ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనపై, పేద ప్రజల భారం పడుతుందన్నారు వెంటనే పెంచిన నిత్యవసరసరకుల ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి నర్సాపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు జ్యోతి సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గ అప్ప ఆంజనేయులు గౌడ్ బ్రాహ్మణపల్లి సర్పంచ్ నర్సింలు బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ ఆనంద్ కుమార్ నర్సాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్ రషీద్ మల్లేష్ యాదవ్ యువజన కాంగ్రెస్ నాయకులు రామా గౌడ్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**– పిఆర్టీయు అధ్యక్షులు అంజిబాబు**



రేగోడు మేజర్ న్యూస్: మండలం నుండి బదిలీల్లో బాగంగా రేగోడు మండల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లినటువంటి మండల పిఆర్టియు బాధ్యుల స్థానంలో కొత్తగా పిఆర్టియు టిఎస్ కమిటీ ని శుక్రవారం రేగోడు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొని చేర్చుకోవడం జరిగిందని పిఆర్టియు టిఎస్ రేగోడు మండల అధ్యక్షులు అంజిబాబు అన్నారు.రేగోడు మండలం టి లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నటువంటి విజయ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా, మండల అసోసియేట్ అధ్యక్షులుగా పంతులు కృష్ణను మండల కార్యదర్శిగా సుప్రియ,అశోక్ లను నియమించినట్లు పేర్కొన్నారు.రేగోడు మండల పీఆర్టియు అధ్యక్షులు అంజిబాబు మాట్లాడుతు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నరసింహ రెడ్డి,జిల్లా కార్యదర్శవెంకన్న, రేగోడు మండల పిఆర్టియు టిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వయంప్రభ,సంఘ బాధ్యులు నవీన్ కుమార్,ఈశ్వరప్ప, సందీప్,రాజేష్,కల్పన తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఖేడ్ ఎమ్మెల్యేకు వీఆర్ఏల వినతి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్ద శంకరంపేట వీఆర్ఏలు నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో వినతిపత్రం సమర్పించారు.. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ యొక్క న్యాయమైన సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించారు... తమకు పే స్కేలు కల్పించాలని అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించాలని.. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్.. జెడ్పిటిసి విజయరామరాజు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు మాజీ ఎంపిటిసి వేణుగోపాల్ గౌడ్.. మండల వీఆర్ఏలు రవి . బేతయ్య ..అశోక్.. ఆయా గ్రామాల వీఆర్ఏలు తదితరులు ఉన్నారు..

# ఉపాధ్యాయులు బాధ్యతా యుతంగా పని చేయాలి



నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం రోజున తన కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా విద్యాశాఖ పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డి ఈ ఓ సానుకూలంగా స్పందిస్తూ విద్యాశాఖ పరిధిలో ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే ఎలాంటి కాలయాపన లేకుండా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరకాయల తిరుపతి, ఊడెం రఘువర్ధన్ రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు శ్రీనాకర్ రెడ్డి, కిష్టారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు శశి కుమార్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్, మురళి, స్వామి గౌడ్, శివ, ప్రవీణ్, బుచ్చిరెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్, లింగమూర్తి, శ్రీకాంత్, సతీష్, రవి కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



మేజర్ న్యూస్. జగదేవపూర్ : తిగుల్ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహంకాళమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ప్రారంభించారు. అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో పురవీధులలో ఊరేగించారు. అలాగే హోమం నిర్వహించి పూజలు నిర్వహించారు. శనివారం వివిధ రకాల పూజలు, ఆదివారం విగ్రహ ప్రతిష్ఠా ఉంటుందని నిర్వహకులు తెలిపారు. అలాగే బోనాలు కూడా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భానుప్రకాష్ రావు, ఎంపిటీసి మంజుల మహేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు నర్సింహ్మారెడ్డి, తిరుపతి రెడ్డి, దయానంద్ రెడ్డి, ఎల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సత్తిరెడ్డి, బాలకృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గడ ప్రత్యేక అధికారి



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ లోనీ కస్తూర్బ గాంధీ విద్యాలయంను శుక్రవారం గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి గుప్తతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి వసతులను ఆకస్మిక తనిఖీ చేసి ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులతో మాట్లాడారు.మెన్యూ ప్రకారం విద్యార్థులకు ప్రతి దినం కూడ మంచి భోజనం అందించాలని,విద్యాలయంలో శుభ్రతని పాటించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శిర్ల శ్యామల మల్లేశం,బొగ్గుల చందు,అనురాధ,ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.



కోహీర్ మండల కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు ప్రోగ్రామ్. కోహీర్ మండలం లో కోహిర్ సెక్టార్ లెవల్ లో తల్లి పాల వారోత్సవాలు ప్రోగ్రామ్ చేయడం జరిగినది. ఐ సి డి యస్. సూపర్ వైజర్. టి. అంజమ్మ గారి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో కోహిర్ ర్యాలీ కూడా నిర్వహించారు అంగన్వాడీ కార్యకర్తలు. ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు తల్లులు. అంగన్వాడి కార్యకర్తలు శైలజ గిరిజ లలిత నాగమణి బాలమణి సరూప బుజ్జమ్మ శశికళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముర్రుపాలు. 6 నెలల పాటు కేవలం తల్లి పాలు అలాగే 7 నెలల. నుండి అదనపు ఆహారం. 2.సం. ల వరకు కూడ తల్లి పాలు కొనసాగించాలని. తెలియజేశారు. బిడ్డ తల్లి పాలు తాగడం వల్ల తల్లికి మరియు బిడ్డలకు కలిగే లాభాలను తెలియజేశారు.

**కోహీర్ మేజర్ న్యూస్**

# సర్వాయి పాపన్న జయంతి పై హర్షం



కొండపాక మేజర్ న్యూస్ : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్వర్వులు ఆదేశాలు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ , రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లకు జిల్లా కల్లు గీత సంఘం అధ్యక్షులు అంబటి బాలుచందర్ ,మండల కుల సంఘం అధ్యక్షులు పెద్ద0కుల శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు ఆరేపల్లి శ్రీనివాస్ గౌడ్ ,పంజల శ్రీనివాస్ గౌడ్,గున్నల దామోదర్ గౌడ్,జనగామ హరికిషన్ గౌడ్,గున్నల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దేవాలయంలో కుటుంబ సభ్యులతో వార్షికోత్సవంలో పాల్గొన్న ఆత్మకూరు నాగేష్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; సంగారెడ్డి పట్టణ 13 వ వార్డు గీత నగర్ లోని పోచమ్మ తల్లి దేవాలయం ప్రథమ వార్షకోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు దేవస్థానంలో టిఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ కుటుంబ సమేతంగా వచ్చి పూజలు చేసినారు, ఈ సందర్భంగా వచ్చినా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమము ఏర్పాటు చేసినారు నాగేష్, ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజాలపైన ఎల్లప్పుడూ ఉండాలి అని, పోచమ్మ తల్లి ఆశిశుళ్ళతో అందరూ బాగుండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతా కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, జగదీష్ బాబు, వివేకానంద కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మీ కాంత్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ప్రభు మొదలైన వారు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



రాయపోల్, మేజర్ న్యూస్ :రక్తదానం చేయడంతో ఒక ప్రాణం నిలుపుకోవచ్చు కోపరేటివ్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్, అనాజిపూర్ మాజీ సర్పంచ్ రామచంద్రన్ గౌడ్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది రోగికి రక్తం అవసరం కావడం చేత టీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమల్ల రాజారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం రాగా వెంబడి స్పందించి పీవీ నరసింహారావు మెమోరియల్ బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ పాల రవీందర్ గౌడ్, రామచంద్ర గౌడ్ రక్తాన్ని అందించారు. రక్తదానం చేసిన వారికి రోగి కుటుంబ సభ్యులు వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.

# కోపరేటివ్ బ్యాంక్ అధికారుల అత్యుత్సాహం

## రైతుల ప్రాణాలతో చెలగాటం



పాపన్నపేట మేజర్ న్యూస్: కోపరేటివ్ బ్యాంక్ అధికారుల అత్యుత్సాహం మూలంగా రైతన్నలు పరువు పోతుందని తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారు. పాపన్నపేట కోపరేటివ్ బ్యాంక్ నుండి మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు గత కొంతకాలం క్రితం దీర్ఘకాలిక రుణాలు తీసుకున్నారు. వాటిని కట్టాలంటూ బ్యాక్ మేనేజర్ రైతులపై ఒత్తిడి తేవడంతో అప్పో సప్పో చేసి కొంతమేర రుణాలు కట్టారు. అయినప్పటికీ బ్యాంక్ అధికారులు అత్యుత్సాహం చూపుతూ రుణ గ్రహీతల అయిన రైతన్నల పేరా పెద్దపెద్ద బ్యానర్లు, పోస్టర్లు తయారుచేసి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, ముఖ్య కూడళ్లు, కళ్ళు దుకాణాలతో పాటు బాధిత రైతుల ఇళ్లకు కట్టి రైతన్నల పరువు తీసే కార్యక్రమం చేపట్టారు. దీంతో రైతన్నలు చేసేది లేక లబో దిబో మంటున్నారు. తమ పొలం వేలం వేస్తామంటూ పేర్లు రాసి బ్యానర్లు ఊర్లో కట్టడంతో తీవ్ర ఆవేదనకు గురి అయిన మండల పరిధిలోని మిన్పూర్ గ్రామానికి చెందిన ఒక రైతు బీపీ పెరిగి ఆసుపత్రిలో చేరగా, మొదల్ల కుంట గ్రామానికి చెందిన రైతు ఒకరు తమ ఊర్లో తన పేరుతో బ్యానర్ కట్టడంతో తమ పరువు పోతుందని భావించి అప్పు చేసి 40 వేల రూపాయల నగదు బ్యాంక్ అధికారులకు చెల్లించి గురువారం సాయంత్రం నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఇంటికి రాకుండా పోయాడని బాధిత రైతు కుమారుడు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఏవైనా ఆస్తులుంటే జప్తు చేయాల్సి ఉంటుంది. బ్యాంక్ అధికారి అలా చేయకుండా వాల్ పోస్టర్లు, బ్యానర్ కట్టి రైతుల పరువు తీయడమే కాకుండా ఎవరెవరు బ్యాంకుకు బాకీ ఉన్నారో వారి పేర్లు మండల పరిధిలోని వివిధ వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేయడంతో రైతన్నలు ఆత్మహత్యకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని మిగతా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా నిబంధనలను పక్కకు పెట్టి రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని మల్లంపేట గ్రామానికి చెందిన రైతు ప్రభు భూషణ్ సంబంధాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇకముందు ఇలాంటి రైతుల పరువు తీసే కార్యక్రమానికి స్వస్తి పలకాలని ఆయన సూచించారు. అధికారులు నిబంధనల ప్రకారం నడుచుకొని రుణాలు వసూలు చేయాలి కానీ రైతుల ప్రాణాలతో చెలగాటమాడొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. 41 42

# తహసిల్దార్‌ను సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు



కౌడిపల్లి సూర్య మెజర్ న్యూస్, కౌడిపల్లి నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఎమ్మార్వోను కౌడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్ దా ర్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు టిఆర్ఎస్ నాయకులతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు డిప్యూటీ తహసిల్దార్ తారాబాయి ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పెద్ద శంకరంపేటలో కాంగ్రెస్ నాయకుల నిరసన



పెద్ద శంకరంపేట్ : రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు నిరసనగా టీపీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం పెద్ద శంకరంపేట లోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు... అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్.. మూసాపేట్ సర్పంచ్ ఎంపీటీసీ అంజిరెడ్డి. రాజు..మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్... సంగమేశ్వర్ రఘుపతి రెడ్డి నారా గౌడ్ ..గంగారెడ్డి .. జహంగీర్.. సాయిలు.. సంగయ్య..జైపాల్ గౌడ్ మహేష్ గౌడ్.. శివ.. తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువలో పడి వ్యక్తి మృతి

కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో శుక్రవారం నాడు చోటుచేసుకుంది స్థానిక ఎస్సై శివ ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన తాటి కిషన్ 45 సం ,,లు మండల కేంద్రమైన కౌడిపల్లికి పని నిమిత్తం కౌడిపల్లి గ్రామానికి వచ్చి ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి చనిపోయినాడు కాగా మృతుని కుమారు డు తాటి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి



క్షేత్ర స్థాయిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందరం ఇబ్బందులు పడు తామన్నారు. మండల స్థాయి అధికారులు వారి వారి మండలాల్లో ఉండే వివిధ రకాల వసతి గ్రుహాలను ఎప్పటికప్పుడు తనఖీలు చేయాలన్నారు. అధికారులు ఖచ్చితంగా హెడ్ క్వార్టర్ల లో ఉండేలా చూసుకోవాల న్నారు.

**-విద్యార్థులకు నాణ్యవంత మైన బోజనాన్ని అందించండి**

ఇదిలా ఉండగా మండలంలో ని బూచనెల్లి గ్రామ శివారులో గల మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ డా. శరత్ ఆకస్మికంగా తనఖీలు చేశారు. వంటగది, వండేతీరు, విద్యార్థినీలకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తు న్నారని వసతి గ్రుహ సిబ్బంది ని అడిగి తెలుసు కున్నారు. వసతి గ్రుహాల్లో విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్నిఅందిం చాలన్నారు.ఆనంతరం విద్యార్థీనిలతో కలసి సహా పంక్తి బోజనం చేశారు. వారితో ముచ్చటిస్తు బోజనం చేయడంతో విద్యార్థీనీలు సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు , తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవోలు, ఆర్ అండ్ బి డీఈ నర్సింలు, ఏఈలు కోటేశ్వరరావు, సంధ్య , వివిధ శాఖలకు చెందిన అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో అడుగుపెట్టడమే లక్ష్యంగా

కోహీర్ /మేజర్ న్యూస్. నియోజకవర్గ పరిధిలోని జహీరాబాద్ మండలంలోని బుచ్చినెల్లి గ్రామానికి చెందిన రైతు బిడ్డ వివిధ సామాజిక కార్యక్రమలతో ప్రజలలో విషశ పేరు ప్రఖ్యాతలు సాదించుకుంటున్న విషయం తెలిసిందే, జహీరాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టడమే లక్ష్యంగా ముందడుగు వేస్తూ విభిన్న కార్యక్రమాలతో ప్రజల్లోకి దూసుకెళ్తున్న రైతు నాయకుడు





ఢిల్లీ వసంత్ బృందం చేపడుతున్న పాదయాత్ర శుక్రవారం 8 వ రోజుకు చేరుకుంది, గత నెల 29 నుంచి జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంగా జయహో జహీరాబాద్ నినాదంతో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో చేస్తున్న పాదయాత్ర శుక్రవారం మధ్యాహ్నం కోహీర్ మండల కేంద్రం మీదుగా బిలాల్ పూర్, మానియర్ పల్లి గ్రామాల వైపు సాగింది, శుక్రవారం ఉదయం కోహీర్ పట్టణంలోని ఓంకారేశ్వర పీఠాధిపతి మత గురువు దక్షిణామూర్తి ఆశీస్సులు తీసుకొని మండల తాహేసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వి ఆర్ ఏ లు చేపడుతున్న దీక్షలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు నివేదిస్తానని అన్నారు, అనంతరం కోహీర్ మండలంలోని వాక్ఫ భూముల సమస్యలను పరిష్కరించాలని తాహేసిల్దార్ కిషన్ తో కోరారు, అనంతరం పాదయాత్రలో భాగంగా ర్యాలీగా బయలుదేరి చరిత్రాత్మక నేపథ్యం కలిగిన హజ్రత్ మౌలానా మొయిజుద్దీన్ దర్గాలో ర్యాలీతో ప్రవేశించి వారి ఆశీస్సులు తీసుకున్నారు, కోహీర్ మండల కేంద్రంలో సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ కుమార్ ర్యాలీకి విశేష స్పందన లభించింది, జహీరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా జయహో జహీరాబాద్ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని ఢిల్లీ వసంత్ అన్నారు..

# హుస్నాబాద్ ఆసుపత్రిలో 24 గంటలు ల్యాబ్ అందుబాటులో ఉండాలి

## ఆసుపత్రి సూపరింటెండెంట్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు



హుస్నాబాద్ సూర్య మేజర్ న్యూస్ న్యూస్:నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రిలో 24 గంటలు షూగర్,డయాబెటిక్, రక్త,మూత్ర, నమూనాల సేకరణ చేసే ల్యాబ్ గర్భిణీ లు ప్రసూతి కొసం వచ్చేవారు ఇటివల గణనియంగా పెరిగిందని రోగులకు అత్యవసర పరిస్థితుల్లో ల్యాబ్ లో టెస్టులు చేయించుకునెందుకు రోగులకు ఎంతగానో ఉపయోగపడుతోందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ నేతృత్వంలో సిపిఐ నాయకులు శుక్రవారం నాడు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య విధాన పరిషత్ డి.టి.హెచ్ సి. వెంటనే స్పందించి ల్యాబ్ 24 గంటలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలని గడిపె మల్లేశ్ కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి,తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మి నారాయణ,సిపిఐ నాయకులు ఎండి అక్బర్,ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్,సహాయ కార్యదర్శి చింతకింది కుమార్,ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె సుజిత్ కుమార్,బానోతు బాబు,జేరిపోతుల వినిష్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత హరంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**సర్పంచ్ గూళ్ల పుష్ప బాగులు**



మిరుదొడ్డి.మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హరం కార్యక్రమంలొ ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ గూళ్ల పుష్ప బాగులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దర్మారం గ్రామంలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామస్థులతొ కలిసి అన్ని విధుల్లో మొక్కలను నాటారు.నాటిన మొక్కలను ఏపుగా పెరిగేలా చూడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామములో పచ్చదనం వెల్లువేరిసెలా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పూలు పండ్ల మొక్కలతో గ్రామంలో పచ్చదనం వెల్లి విరిసెలా కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం.గ్రామ యువకులు పలువురు పాల్గొన్నారు.

# సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు



హుస్నాబాద్ సూర్యా మేజర్ న్యూస్:గోమాత భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు గోమాత భజన మండలి సభ్యురాలు రాగి కవిత వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలందరూ కలిసి ఒకే దగ్గర చేరి సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారని, ఒకరికొకరు పసుపు కుంకుమ, వయనాలు ఇచ్చుకోవడం జరిగిందన్నారు. గోమాత భజన మండలి ఆధ్వర్యంలో అనేక సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు ఆడపిల్లలు మన సాంప్రదాయ పద్ధతులు పాటించడం లేదని, వారు మన సాంప్రదాయ పద్ధతులు అలవాటు చేసుకునేలా గోమాత భజన మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని 40 మంది సభ్యులు, 41 రోజుల పాటు మహా యజ్ఞంలా కుంకుమ బొట్టు, పువ్వులు, చేతులకు ఎర్ర గాజులు, కాళ్ళకు పసుపు ప్రతిరోజు దరిస్తున్నామన్నారు. ఈ మహా యజ్ఞంలో హుస్నాబాద్ పట్టణంలోని మహిళలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అధిక వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



కోహెడ సూర్య మేజర్ న్యూస్:ఇటీవల అధిక వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయిన లబ్ధి దారులకు తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కరికి 3200/-రూపాయల చొప్పున ఇవ్వడం జరిగింది. ఇట్టి చెక్కులను తహశిల్దర్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్,జడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్ రావు చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేయాడం జరిగింది.ఈ కార్యక్రమం లో తహశిల్దార్ మహమ్మద్ జావిద్ అహ్మద్,డిప్యుటీ తహశిల్దార్ బండి రమేష్,సీనియర్ అసిస్టెంట్ సురేందర్ గిర్ర వారి మండల నాయకులు కొక్కుల సురేష్, మాజీ సర్పంచ్ సుతారి కనకయ్య,బిక్షపతి,పొలవైని కుమారస్వామి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వాతి నక్షత్రం



సిద్ధిపేటరూరల్ మేజర్ న్యూస్: స్వయంభులక్ష్మీనరసింహస్వామి పుల్లూరు బండ క్షేత్రంలో ఘనంగా శుక్రవారం స్వాతి నక్షత్రం హోమం వరలక్ష్మి వ్రతం నిర్వహించారు ఈ సందర్భంగా వైదిక నిర్వహణ కలకుంట్ల కృష్ణమాచార్యులు దేవాలయంలో స్వాతి నక్షత్రం మరియు వరలక్ష్మి పురస్కరించుకుని లోక కళ్యాణార్థం ప్రజలంతా కూడా సుఖశాంతులతో ఉండాలని రాష్ట్రము దినదినాభివృద్ధి జరగాలని సంకల్పించి స్వామివారికి పంచామృత అభిషేకము అర్చన అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం మరియు సుదర్శన నారసింహ హవనము కలకుంట్ల కృష్ణమాచార్యుల శేషాచార్యులు, సాయి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు కోడూరు శ్రీనివాసు,యాదగిరి గౌడ్ ,వైప్రవీణు మరియు చంద్రమౌళి, ప్రముఖ వ్యాపారవేత్త కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.